


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL    ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి    బుధవారం 28-11-2023    సంపుటి : 06    సంచిక : 81    పేజీలు : 8    వెల : రూ 3-00

# వర్చువల్ గా 12 విద్యుత్ స్టేషన్లు ప్రారంభం



విజయవాడ, నవంబర్ 28( విభారె) , విద్యుత్ సబ్‌స్టేషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారికి కష్టాలు తీరనున్నాయని సీఎం జగన్ ప్రకటించారు. 12 సబ్ స్టేషన్లను ప్రారంభించిన సీఎం జగన్‌వాటిని స్థానికులకే అంకితం చేస్తున్నామని ప్రకటించారు. రైతులకు 9 గంటల విద్యుత్ పగటి పూటే ఇవ్వాలని అధికారంలోకి రాగానే నిర్ణయించామని గుర్తు చేశారు. రాష్ట్ర విద్యుత్ రంగ చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 28 సబ్ స్టేషన్లకు ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ శ్రీకారం చుట్టింది. సీఎం జగన్ వర్చువల్ విధానంలో 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, 12 సబ్‌స్టేషన్ల ప్రారంభోత్స వాలు చేశారు. 14 జిల్లాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం అవుతోందని సీఎం జగన్ తెలిపారు. 28 సబ్ స్టేషన్లలో కొన్నింటిని ప్రారంభించాం, కొన్నింటి పనులు ప్రారంభిస్తాం. గోదావరి ముంపు ప్రాంతాల్లో చింతూరు, వీఆర్‌పురం, ఎటపాక తదితర ప్రాంతాల్లో ఇటీవలే తిరిగినప్పుడు సబ్‌స్టేషన్లే లేకపోవడంవల్ల ఇబ్బందులు వస్తున్నాయని అక్కడి వారు చెప్పారు. ఆ సమస్యను పరిష్కరిస్తూ.. అక్కడ సబ్‌స్టేషన్లను ఇవాళ ప్రారంభిస్తూ అక్కడి ప్రజలకు అంకితం చేస్తున్నామని తెలిపారు. 12 సబ్‌స్టేషన్లను ఇవాళ ప్రారంభిస్తున్నాం, 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు .ట్రాన్స్‌మిషన్ కెపాసిటీని విస్తరించుకుంటూ, నాణ్యమైన విద్యుత్ ప్రతి గ్రామానికి ప్రతిరైతుకు ఇచ్చే వ్యవస్థను క్రియేట్ చేస్తున్నామని జగన్ తెలిపారు. రైతులకు 9 గంటలపాటు పగటిపూటే ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లోనే విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి శ్రీకారం చుట్టాం. రూ.1700 కోట్ల తో ఫీడర్లను ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నాం. ఉచిత విద్యుత్‌ను స్థిరంగా ఇవ్వడానికి రూ.2.4లకే యూనిట్ ధరతో సెకీతో ఒప్పందం చేసుకున్నాం. మరో 25 సంవత్సరాలపాటు రైతులకు ఎలాంటి ఢోకా లేకుండా ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దీనివల్లరాష్ట్ర ప్రభుత్వంపై భారం తగ్గుతుందని సీఎం వివరించారు. దాదాపు రూ.3099 కోట్లు సబ్‌స్టేషన్లకోసం ఖర్చుచేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. రూ. 3400 కోట్లతో 850 మెగావాట్ల సోలార్ పవర్‌కు శ్రీకారం చుడుతున్నామన్నారు. 6500 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. 8 సబ్ స్టేషన్లలో 200 మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. 850 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు వల్ల 1700 ఉద్యోగాలు వస్తున్నాయి. హెచ్‌పీసీఎల్‌తో రూ.10 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం పెడుతున్నాం. సోలార్,విండ్, పీఎస్పీ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను వీరు పెడుతున్నారు. దాదాపుగా 1500 మందికి ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయి. కాలుష్యరహిత విద్యుత్ రాష్ట్రానికి మేలు చేస్తుంది. పలు విద్యు త్ ప్రాజెక్టులను ఈరోజు ఇక్కడి నుంచి ప్రారంభిస్తూ.. ఈ రంగంలో మరింత అభివృద్ధి సాధించే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు

# దళితుల నిధులను పక్కదారి పట్టించిన జగన్

**దళితుల సంక్షేమ పథకాల రద్దు**
**ఆక్వారైతులకు న్యాయం చేస్తాం**
**యువగళం పాయాత్రలో లోకేశ్ వెల్లడి**

అంబేద్కర్ కోనసీమ,నవంబర్28( విభారె) : తన ఎస్సీలు, బీసీలు అంటున్న జగన్మోహన్రెడ్డి ఆయా వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారని లోకేశ్ మండిపడ్డారు. దళితులకు చెందాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేయడమేగాక, రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్ అని ఆరోపించారు. ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై టీడీపీ యువనేత నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమకు జరిగిన అన్యాయాలను ప్రశ్నించిన దళితులను జగన్ సర్కారు అణచివేసిందని విమర్శించారు. అమలాపురంలో యువగళం పాదయాత్రకు జనం నీరాజనం పలుకుతున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని చూసేందుకు ప్రజలు భారీగా రోడ్లపైకి వచ్చారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్‌కి జనం అభివాదం చేస్తున్నారు. మహిళలు, యువత, వృద్ధులను కలుస్తూ వారి సమస్యలను నారా లోకేష్ తెలుసుకుంటున్నారు. విద్యుత్ ఛార్జీల బాదుడు తట్టుకోలేకపోతున్నామని.. లోకేష్ వద్ద మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు,



గ్యాస్, ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ ప్రభుత్వం సామాన్యుడిపై పెను భారం మోపిందని నారా లోకేష్ పేర్కొన్నారు. పెరిగిన ఖర్చులతో బతకడం కష్టంగా మారిందన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మా పై భారం తగ్గించాలని లోకేష్‌ను మహిళలు కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని లోకేష్ తెలిపారు. జగన్ 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచేశాడని... బిల్లు పట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జిల్లాలో కొనసాగుతోంది. మంగళవారం ఉదయం పేరూరు క్యాంప్ సైట్ నుంచి లోకేష్ పాదయాత్రనుప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్‌ను కోనసీమజిల్లా ఆక్వా రైతులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరిస్తామని యువనేత హామీ ఇచ్చారు.

# స్కిల్ కేసులో బెయిల్‌పై విచారణ

**డిసెంబర్ 11కు వాయిదా వేసిన సుప్రీం**

న్యూఢిల్లీ,నవంబర్28 ):స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కేసులో ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఏపీ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ డిసెంబర్ 11వ తేదీకి వాయిదా పడింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ కుమార్ మిశ్రా ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చిన వెంటనే ఈ అంశపై ఇతర బెంచ్ ముందు ఉన్న క్వాష్ పిటిషన్ పై తీర్పు రావాల్సి ఉన్నందున పిటిషన్ పై విచారణ వాయిదా వేస్తామని ధర్మాసనం తెలిపింది. ఈ సమయంలో సీఐడీ తరపు లాయర్లు హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉన్నాయని వాదనలు వినిపిస్తామన్నారు. ఈ అంశంపై చంద్రబాబుకు నోటీసులు జారీ చేస్తామన్న సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఎనిమిదో తేదీ లోపు కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. అదే సమయంలో చంద్రబాబు బెయిల్ షరతుల అంశాన్ని సీఐడీ తరపు న్యాయవాదులు ప్రస్తావించారు. ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన సమయంలో పెట్టిన షరతులు పెట్టాలని కోరారు. అయితే స్కిల్ కేసు అంశంపై ఇరు వర్గాలు బహిరంగ ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేసింది. అదే సమయంలో నవంబర్ మూడో తేదీన హైకోర్టు పెట్టిన బెయిల్ షరతుల్లో రాజకీయ ర్యాలీలు, సభల్లో పాల్గొనకూ డదన్న అంశం మినహా మిగిలిన షరతులు వర్తిస్తాయని తెలిపారు. ఎనిమిదో తేదీ లోపు చంద్రబాబును కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను పదకొండో తేదీకి వాయిదా వేసింది.. ఇరు పక్షాలూ స్కిల్ డెవలప్ మెంట్ కేసు గురించి బహిరం గంగా వ్యాఖ్యానాలు చేయరాదని సుప్రీంకోర్టు సూచించింది. స్కిల్ డెవలవ్ మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరం జైలులో 52 రోజులపాటు



రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు అరోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. తర్వాత చంద్రబాబుక రెగ్యులర్ బెయిల్ మంజూరు అయ్యింది. చంద్రబాబుకు వ్యతిరేకంగా ఒక్క సాక్ష్యం చూపించలేకపోయారని హైకోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేసింది. హైకోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులోతమ వాదనలు హైకోర్టు ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో సీఐడీ పేర్కొంది. హైకోర్టు తన పరిధి దాటి తీర్పులో ఏపీ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేసిందని సీఐడీ పిటిషన్‌లో ఆరోపించింది. 2021 డిసెంబర్ 9న స్కిల్ కేసు నమోదు చేశారు. 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో చంద్రబాబును ౦37గా సీఐడీ చేర్చింది. 17ఏ వర్తింపుపై చంద్రబాబు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ అత్యంత కీలకంగా మారింది. ఆ పిటిషన్ పై వచ్చే తీర్పును బట్టే చంద్రబాబుపై కేసుల అంశం తేలే అవకాశం ఉంది. 30వ తేదీలోపు వస్తుందని అనుకుంటున్నారు. కానీ స్పష్టత లేదు.

# పూలే బాటలో సీఎం జగన్: మంత్రి కారుమూరి

అమరావతి: తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జ్యోతీరావ్ పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, మేరుగ నాగార్జున, తెలుగు, సంస్కృత అకాడమి ఛైర్ పర్సన్ లక్ష్మీపార్వతి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పలువురు పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, పూలే బాటలో నడుస్తున్న వ్యక్తి సీఎం జగన్ అని,



పూలే ఆశించిన సామాజిక సాధికారత సీఎం జగన్ సాధించారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీలను చంద్రబాబు అణగదొక్కాలనుకున్నారని, బలహీన వర్గాల గుండె చప్పుడు సీఎం జగన్ అని మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ సీఎం జగన్‌కు ప్రజలు రుణపడి ఉంటారన్నారు.

## బంగాళాఖాతంలో బలపడిన వాయుగుండం.. తుఫాన్‌గా మారే అవకాశం..

**3 రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం..**

దక్షిణ అండమాన్ సముద్రం దానికి ఆనుకుని ఉన్న మలక్కా జలసంధి మీదుగా ఏర్పడిన అల్పపీడన ప్రాంతం ఈరోజు నవంబర్ 28వ తేదీ ఉదయం 0830 గంటలకు దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా పశ్చిమ దిశగా పయనించింది. ఈ అల్పపీడనం నవంబర్ 30, 2023 నాటికి పశ్చిమ-వాయువ్య దిశగా పయనించి ఆగ్నేయ బంగాళాఖాతంలో ప్రవేశించింది.. అల్పపీడనంగా మారే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ బంగ్లాదేశ్ దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ఉపరితల ఆవర్తనం ఇపుడు బలహీన పడింది. అనంతరం ఇది వాయువ్య దిశగా కదిలి, మరింత బలపడి తదుపరి 48 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంపై తుఫానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌పై అధికంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణం లో తూర్పు, ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ అధికారులు చెప్పారు. దీంతో మూడు రోజులకు వాతావరణ సూచనలను వెల్లడించింది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో ఈరోజు, రేపు (నవంబర్ 29వ తేదీ) ఎల్లుండి (నవంబర్ 30వ తేదీ) మూడు రోజుల పాటు తేలిక పాటి నుండి మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# ఎన్నికల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు

**ప్రలోభాలపై దృష్టి సారించాలి**
**మద్యం, నగదు పంపిణీలపై ప్రత్యేక ఫోకస్**
**ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు**
**రాష్ట్ర ఎన్నికల నిర్వహణపై కేంద్రం సమీక్ష**
**పలు సూచనలు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం**

న్యూఢిల్లీ/హైదరాబాద్,నవం బర్28 : ఎన్నికల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రలోభాలపై దృష్టి సారించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది .మద్యం, నగదు కట్టిడిలో చివరి రెండు రోజులు కీలకమని సీఈసీ తెలిపింది. మావోయిస్టు,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈసీఐ సూచించింది. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల అధికారి, ఇతర అధికారులతో సమీక్షించింది. ఈ కాన్ఫరెన్స్‌కు లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్, నోడల్ ఆఫీసర్ చీఫ్ మహేష్ భగవత్, జిల్లా ఎన్నికల అధికారులు, సీపీలు, ఎస్పీలు హాజరయ్యారు. సీఈఓ వికాస్ రాజ్, ఆయన బృందం కూడా పాల్గొంది. మంగళవారం సాయంత్రం ప్రచార పర్వం ముగియనుండడంతో తీసుకోవాల్సిన చర్యలపై ఇసి సూచనలు చేసింది. 35వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు ,3లక్షల మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. 13 జిల్లాల్లో సాయంత్రం 4 గంటలకు ప్రచార గడువు ముగియనుంది. పోలింగ్ టైం ముగియగానే




సెగ్మెంట్లు ఖాళీ చేయాలని స్థానికేత రులకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. 119 అసెంబ్లీ కేంద్రాలు - 2290 అభ్యర్థులు, ఒకేదశలో ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 60వేల బ్యాలెట్ యూనిట్లు, అదనంగా మరో 14వేలు ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేస్తోంది. ఈ నెల 30వ తేదీ పోలింగ్ నిర్వహించి, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గడువు ముగియడంతో అభ్యంతరకర, రాజకీయపం ౕమైన,బల్క్‌ఎస్ఎంఎస్‌ల ప్రసారంపై ఎన్నికల అధికారులు నిషేధం విధించారు. వీటి ప్రసారాలపై నిశితంగా పర్యవేక్షించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు 48 గంటల ముందు నుంచే రాజకీయపరమైన ఎస్ఎంఎస్‌ల ప్రసారాలను కేంద్ర ఎన్నికల కమిషన్ నిలిపివేయాలని ఆదేశించినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా ఎస్ఎంఎస్‌లు పంపరాదని సూచించారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే విచారణ జరిపి భారత శిక్షాస్మృతి ప్రజాప్రాతినిధ్యం చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అయ్యే ఖర్చును కూడా పరిగణనలోకితీసుకుంటామనివెల్లడించారు. మరోవైపుపోలింగ్‌కోసంరాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. గురువారం ఉదయం 7 గంటలకు రాష్ట్రవ్యాప్తం గా పోలింగ్ మొదలవనుంది. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్‌కోలాహలంనెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ కొనసాగుతోంది. ఓటర్ స్లిప్పుతోపాటు ఓటరు గుర్తింపు కార్డ్ తీసుకెళ్లి ఓటర్లు అందరూ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.

# సంపాదకీయం

బుధవారం 29-11-2023

## మహూవా ఎంపీ సీటుకు ఎసరు

తృణమూల్ కాంగ్రెస్ తరఫున ఎన్నికై లోక్‌సభలో ప్రవేశించిన మహువా మొయిత్రా చాలా త్వరగానే 'వార్తల్లో వ్యక్తి' అయ్యారు. తీరా నాలుగేళ్లయ్యే సరికల్లా వివాదంలో చిక్కుకున్నారు. ఏం జరిగిందో అందరూ గ్రహించే లోగానే ఉరుము లేని పిడుగులా, ఊహించని ఉత్పాతంలా వచ్చిపడిన వివాదం చివరికామె పార్లమెంటు సభ్యత్వానికి కూడా ఎసరుపెట్టేలా పరిణమించింది. సభ్యుల నైతిక వర్తనను నియంత్రించే లోక్‌సభ ఎథిక్స్ కమిటీ ఆమెను సభ నుంచి బహిష్కరించాలని స్పీకర్‌ను కోరుతూ గురువారం నివేదికను ఆమోదించింది. ఇందుకు ప్రధానంగా అనైతిక వర్తన, తీవ్ర తప్పిదాలకు పాల్పడటం కారణాలుగా చూపింది. అంతేకాదు... ఈ విషయంలో సంస్థాగత విచారణ, చట్టపరంగా గట్టి చర్యలు అవసరమని సిఫార్సు చేసింది. పార్లమెంటు సభ్యులు సభలో ప్రశ్నలు వేయటానికి వినియోగించే ఎన్ఐసీ వెబ్‌సైట్ లాగిన్, పాస్‌వర్డ్ ఆమె తన స్నేహితుడైన దుబాయ్ రియలెస్టేట్ వ్యాపారి దర్శన్ హీరానందానీకి ఇచ్చారనీ, ఆయన నుంచి కోటి రూపాయల ముడుపులు తీసుకుని ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీ సంస్థలపై ప్రశ్నలు సంధించారనీ మొయిత్రాపై వచ్చిన ఆరోపణలు. ఆ ప్రశ్నలు అదానీ సంస్థల ప్రయోజనాలు దెబ్బతీసేంత తీవ్రమైనవా? అందువల్ల హీరానందానీకి ఒరిగేదేమిటి? ముడుపుల సంగతిని మొయిత్రా తోసి పుచ్చారు. లాగిన్, పాస్‌వర్డ్ ఇచ్చినట్టు అంగీకరించారు. అందుకుగల కారణాలు చెప్పారు. దేశభద్రతకు ముప్పు తెచ్చే చర్య అనీ, లంచం తీసుకుని ప్రశ్నలేయటం అనైతికమనీ బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే గత నెలలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఫిర్యాదు చేశారు. కమిటీ విచారణ తీరుతెన్నులను ప్రశ్నిస్తూ ఇప్పటికే మొయిత్రా ఓం బిర్లాకు లేఖ రాశారు. కమిటీ తనను ప్రశ్నించిన తీరు 'వస్త్రాపహరణం' మాదిరిగా వున్నదంటూ దుయ్యబట్టారు. మొయిత్రా రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ వలె ఆంగ్ల భాషాప్రావీణ్యం వుండటం వల్లనే త్వరగా ఆమెకు పేరుప్రతిష్టలు సాధ్యమైనాయని అనుకోవటానికి లేదు. ప్రసంగించదల్చుకున్న అంశంపై పట్టు సంపాదించటం ఒక్కటే మొయిత్రా ప్రత్యేకతని చెప్పడానికి కూడా లేదు. విషయ పరిజ్ఞానంతోపాటు విస్ఫులింగాలు విరజిమ్మే స్వభావం, నిర్భీతిగా పాలక పక్షాన్ని నిలదీసే తత్వం ఆమెకొక విశిష్టతను తీసుకొచ్చాయి. అంతకుముందు మూడేళ్లు ఆమె తృణమూల్ ఎమ్మెల్యేగా పనిచేశారు. కానీ మొయిత్రా గురించి దేశానికంతకూ తెలిసిందిఈ నాలుగేళ్ల కాలంలోనే. సభలోనే కాదు... వెలుపల కూడా ఆమె ప్రధాని నరేంద్ర మోదీకి, బీజేపీకి వ్యతిరేకంగా నిప్పులు చిమ్ముతారు. మూకుమ్మడి అత్యాచారం కేసులో యావజ్జీవ శిక్షపడిన గుజరాత్ దోషులకు క్షమాభిక్ష పెట్టడాన్ని సవాలు చేస్తూ ఆమె సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎథిక్స్ కమిటీ విచారణలో నిర్ధారించిన అంశాలేమిటో, అవి ఏరకంగా తీవ్రమైన స్వభావంతో కూడుకున్నవో ఇంకా తెలియాల్సి వుంది. ఎన్ఐసీ లాగిన్, పాస్‌వర్డ్ ఇవ్వటం విషయంలో ఇంతవరకూ ఎలాంటి నిబంధనలూ లేవు. అయినా సరైంది కాదనుకుంటే ఆమెను మందలించవచ్చు. కమిటీలోని విపక్ష సభ్యులు చెబుతున్న ప్రకారం 800 మంది ఎంపీల్లో అనేకులు సగటున కనీసం ఇద్దరు ముగ్గురికి ఇలా ఇస్తారు. కంప్యూటర్ల వాడకం, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవటం ఇందుకు కారణం. ఈ విషయంలో స్పీకర్ ఏం నిర్ణయిస్తారన్నది చూడాలి. ఆ సంగతలా వుంచితే ఫిర్యాదు, విచారణ వగైరాలన్నీ ఆదరాబాదరాగా సాగినట్టు కనబడుతోంది. అక్టోబర్ 26న కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ నెల 2న జరిగిన రెండో సమావేశం మధ్యలోనే ముగిసింది. అడిగినవాటికి జవాబివ్వకుండా ఆమె దుర్భాషలాడారని కమిటీ ఛైర్మన్ వినోద్ కుమార్ సోంకార్ ఆరోపిస్తే... ఫిర్యాదుతో సంబంధం లేని ప్రశ్నలతో తన వ్యక్తిత్వాన్ని దిగజార్చేలా వేధించారన్నది మొయిత్రా ఆరోపణ. దుబాయ్ వెళ్తే ఏ హోటల్‌లో దిగుతారు... మీతో ఎవరుంటారు... మీరు మీ మిత్రులతో మాట్లాడుతున్నట్టు వారి భార్యలకు తెలుసా అని అడిగారని కూడా ఆమె ఆరోపించారు. దీనికి నిరసనగా ఆమె, విపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. కమిటీ విచారణ గోప్యం కనుక ఆరోపణలు, ప్రత్యారోపణల్లో నిజానిజాలేమిటో తెలియదు. అయితే ఈ మొత్తం వ్యవహారం మన పార్లమెంటరీ వ్యవస్థ ఔన్నత్యాన్ని దెబ్బతీస్తుందన్నది మాత్రం వాస్తవం. అసలు దూబే ఫిర్యాదుకు మొయిత్రా మాజీ సహచరుడు దేహద్రాయ్ లేఖ ఆధారమన్న సంగతి కమిటీకి తెలుసా? కమిటీకిచ్చిన అఫిడవిట్‌లో మొయిత్రాకు ముడుపులు చెల్లించానని హీరానందానీ అంగీకరించారా? లేదని విపక్ష సభ్యులు చెబుతున్నారు.

# పేద ప్రజలకు ఆర్థిక భరోసా జగనన్న

## ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 28 – పేద ప్రజలకు ఆర్థిక భరోసా జగనన్న అని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు రైతు నగరంలో వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 184 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వల్ల ఈ నాలుగున్నరేళ్లలో అందిన లబ్ధిని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన లబ్ధిదారునికీ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేసి ఆర్థికభరోసా కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని కొనియాడారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేలా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు పాలనను చేరువ చేశారని అన్నారు. విద్య, వైద్యం, సేద్యం రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబునిస, వైస్ చైర్మన్ పామ్ షావలి. మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. అగ్రికల్చర్ యమ్ ఈఓ మణిమోహన్ రెడ్డి , వార్డు వైసిపి నాయకులు రామ సుబ్బారెడ్డి, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎం కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పాల వెంకట శ్రీను, వెంకటేశ్వర రెడ్డి, శివాజీ శ్రీను, రమేష్, మధు గోపాల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి ,భాస్కర్ రెడ్డి వైసిపి నాయకులు అనిల్ అమృతరాజ్, రహంతుల్లా ,మారియు మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు

# ప్రజల బాగోగులు కోసమే సంక్షేమ పథకాలు ఎమ్మెల్సీ ఇసాక్ బాషా





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 28– ప్రజల బాగోగులు కోసమే సంక్షేమ పథకాలు అని ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా పేర్కొన్నారు . మంగళవారం 5–వార్డు 17– వార్డు 29 వార్డులో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్సజగన్) కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ హజరు అయ్యారు. ముందుగా సచివాలయ కన్వీనర్లుగృహ సారథులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి వార్డు సచివాలయంకు చేరుకొని డిబిటి– నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న నవరత్నాల పథకాల అమలుసంబంధించినడిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్నివివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్అధికారులు. కౌన్సిలర్లు.వైసీపీనాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్ని జన్మలెత్తినా మమ్ములను భయపెట్టలేరు

## మా మీద నమ్మకంతోనే తెదేపాలోకి వస్తున్నారు

## భూమా అఖిలప్రియ



భూమా అఖిలప్రియ సమక్షంలో తెదేపాలో చేరిన దృశ్యం

అళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 28 విభారె న్యూస్ :– అందరూ కుమ్మక్కై మమ్ములను భయపెట్టాలని పన్నాగాలు పన్నుతున్నారని, ఎన్ని జన్మలెత్తినా ఎవరు మమ్ములను భయపెట్టలేరని మా మీద నమ్మకంతోనే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల ఎస్సీ కాలనీలో 70 కుటుంబాలకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని కక్ష సాధింపులు అధ్యాయంగా పరిపాలన నడుస్తుందని ఆమె ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగుంటుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని అందుకే మేము ఎక్కడికి పోయినా ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు. ఆళ్లగడ్డ తాలూకా రాజకీయాల్లో భూమా దంపతులు అంటేనే కార్యకర్తలను కాపాడుతారని, ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటారని ఆమె అన్నారు. ప్రస్తుతం తాలూకాలో వైకాపా నాయకులు చేస్తున్న రాజకీయాలను చూసి సిగ్గుతో తలవంచుకొనేలా ఉన్నాయన్నారు. డబ్బులు తీసుకొని పంచాయతీలు ఆమె ఆరోపించారు. మా కుటుంబ సభ్యులతో కలిసి అందరూ కుమ్మక్కై మమ్ములను భయపెట్టాలని చూస్తున్నారని ఎన్ని జన్మలెత్తినా వారు భయపెట్టలేరన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే జనరంజకమైన పాలన ఉంటుందన్నారు. పడకండ్లలో అభివృద్ధి చేసింది మా హయాంలోనే అన్నారు. గతంలో చేరిన వారు పలువురు తమ తప్పు తెలుసుకొని తమ దగ్గరకు వస్తున్నారని వారి రాకను మేము స్వాగతిస్తున్నామన్నారు. మా ఇంట్లో మనుషులైన మీరు తిరిగి మా దగ్గరికి రావడం సంతోషంగా ఉందన్నారు. వైకాపా, బిజెపికి చెందిన 70 కుటుంబాల వారు నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. అందరం కలిసి ఆళ్లగడ్డను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లామని అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమేనని భూమా అఖిలప్రియ అన్నారు. ఓబుళపతి తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. భార్గవ్ రామ్, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి , తెదేపా నాయకులు చింతకుంట్ల రామశేఖం ఇటిక్యాల శేఖర్ రెడ్డి, కందుకూరు మాధవరెడ్డి, బాల పుల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ నరసింహులు, మద్దిలేటి తదితరులు ఉన్నారు.



## సచివాలయ సిబ్బందికి శిక్షణనిచ్చిన సూర్య ప్రకాష్.

విభారె న్యూస్ నవంబర్ 28 ఎమ్మిగనూరు. ఎమ్మిగనూరు మునిసిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పర కళ్యాణ మండపం నందు నందవరం ఎ.యస్.ఒ. సూర్య ప్రకాష్ వార్డు సచివాలయం సిబ్బందికి(ఎన్యుమరెటర్) ఎ.పి. కుల సర్వే 2023 పై శిక్షణ కార్యక్రమము నిర్వహించారు.

## 6వ సచివాలయం పరిధిలో జగనన్న పల్లెకు పోదాం



జండా ఎగుర వేస్తున్న దృశ్యం

అళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 28 విభారె న్యూస్ :– ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో ఆరవ వార్డు సచివాలయం తొమ్మండ్రు వీధి లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు జగనన్న పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు గోపవరం నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆరవ వార్డు సచివాలయం పరిధిలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు డైరెక్ట్ బెనిఫిషర్ ట్రాన్సుర్ ద్వారా సుమారు 23 కోట్ల పైచిలుకు అర్హులైన లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ రమేష్ గౌడ్, సచివాలయం కన్వీనర్ శంకర్ రెడ్డి, బండినరసయ్య, వైఎస్సార్సీపీ నాయకులు బద్రి లింగారెడ్డి, బద్రి మణికంఠ రెడ్డి,రాచంరెడ్డి రఘునాథరెడ్డి, కల్లుట్ల స్వామి రెడ్డి, వాలంటీర్స్,సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు,పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. అనంతరం పార్టీ జెండాను వార్డు కౌన్సిలర్ లు,మరియు పట్టణ అధ్యక్షులు చేతుల మీదుగా ఎగురవేయడం జరిగినది.

## 30 వతేదిన మున్సిపల్ కౌన్సిల్ సదారణ సమావేశం

### రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 28– మున్సిపల్ కౌన్సిల్ సదారణ సమావేశం ఈ నెల 30 వ తేదీన జరుగుతుందని కమిషనర్ రవి చంద్రా రెడ్డి తెలిపారు. మంగళవారం కమిషనర్ రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధికి తగు విధంగా అజెండా ను పొందుపరచడం జరిగిందన్నారు. కౌన్సిల్ సాధారణ సమావేశం కు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు హాజరు కావాలని కోరారు.

## దళిత హక్కుల పరిరక్షణకై డిసెంబర్ 4న చలో ఢిల్లీ జయప్రదం చేయండి:- కెవిపిఎస్ ...



సంతకాలు సేకరణ చేస్తున్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం బృందం.

విభారె న్యూస్ నవంబర్ 28 ఎమ్మిగనూరు. దేశంలో రాష్ట్రంలో దళితుల హక్కుల పై పాలక ప్రభుత్వాలు పెత్తందారులు దాడులు పెరిగాయని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవ సహాయం పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సోమప్ప సర్కిల్ నందు చలో ఢిల్లీ జయప్రదం చేయాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. దళితుల హక్కుల సామాజిక న్యాయసాధన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. డిసెంబర్ 4న చలో ఢిల్లీకి వేలాదిమంది దళితుల రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు అంతోనిసుమాల,పట్టణ అధ్యక్షులు రాజు నాయకులు కలగట్ల రాజా రమేష్ ఎం. రంగన్న ఎం.ఆనందు గుడికల్ కే శాంతరాజు రైతు సంఘం నాయకుడు తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## మూడో పెళ్లికి... రెండో భార్య సాక్షి

విజయవాడ, నవంబర్ 28, వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ మూడో సారి ఒకింటి వారయ్యారు. కైకలూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సుజాతను వివాహం చేసుకున్నారు. సుజాత ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటర మణకు ఇదిమూడోవివాహం. ఈ మూడో పెళ్లికి రెండో భార్య సాక్షి సంతకం చేయడం కథలో అసలు ట్విస్ట్. భార్య, కుమారుడు సమక్షంలోనే మూడో పెళ్లి జరిగింది. ఎమ్మెల్సీ మొదటి భార్య అనారోగ్యంతో చనిపోయారు. అప్పటికి ఆమెకు ఓకుమార్తె ఉంది. తర్వాత వెంకట రమణ రెండో పెళ్లి చేసుకున్నారు. రెండో పెళ్లి ద్వారా ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు. ఇప్పుడు మూడో పెళ్లి చేసుకున్నారు. మూడో పెళ్లి చేసుకున్న సుజాత ఏలూరు రేంజ్ అటవీ శాఖలో సెక్షన్ అధికారిగా పని చేస్తున్నారు. ఆమెకు కూడా గతంలో పెళ్లి జరిగి ఓ కుమారుడు ఉన్నారు. ఆమెకు రెండో పెళ్లి కాగా వెంకటర మణకు మూడో పెళ్లి .కుటుంబంలోఎలాంటి గొడవలు రాకుండా రెండో భార్యను ఒప్పించి ఎమ్మెల్సీ మూడో పెళ్లి చేసుకున్నారు. స్వయంగా రెండో భార్య సాక్షి సంతకం చేయడమే దీనికి కారణం. జయ మంగళ వెంకట రమణ ఇటీవలి కాలం వరకూ టీడీపీలోనే ఉన్నారు. ఆయన కైకలూరు నియోజకవర్గ ఇంచార్జ్‌గాఉన్నారు. జయమంగళ వెంకటరమణ 1999లో తెలుగుదేశం ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 2005లో కైకలూరు జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరపున కైకలూరు నియోజకవర్గం గెలిచి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు.

## ఆపరేషన్ ఆపొజిషన్...

విజయవాడ, నవంబర్ 28,ఏపీలో ఎన్నికలలెక్కలు మారుతున్నాయి. తెలంగాణ ఫలితాలు వెల్లడి తరువాత ఇక ఏపీలో రాజకీయం ఎ ే డ ా క ్ క న ు ం ద ి . ఇప్పటికేటీడీపీ,జనసేనపొత్తు ఖాయమైంది. తెలంగాణలో బీజేపీకి మిత్ర పక్షంగాఎన్నికల బరిలోకి దిగిన పవన్.. ఏపీలో తమ రెండు పార్టీలతో బీజేపీ కలిసి వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ నిర్ణయంఏంటనేది అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది. ఢిల్లీ పరిణామాలపైన స్పష్టతతో ఉన్న జగన్ తన మార్క్ వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు. ఏపీలో నయా సమీకరణాలు: తెలం గాణ ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెల్లడి కానున్నాయి. తెలంగాణ ఎన్నికల ఫలితాల తరువాత ఏపీలో ఎన్నికల రాజకీయంరాజుకోనుంది. ఏపీలో టీడీపీతో జతకట్టినపవన్‌కల్యాణ్. .తెలంగాణలో బీజేపీ తో ముందుకు వెళ్తున్నారు. అక్కడ టీడీపీ పోటీ నుంచి తప్పుకుంది.దీంతో,ఏపీమూలాలుఉండి తెలంగాణలో స్థిర పడిన ఓటర్లు బీజేపీ-జనసేనకు మద్దతిస్తారని కమలం పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. కానీ, అక్కడ టీడీపీ మద్దతు దారులు నేరుగా ప్రియాంక ర్యాలీల్లో పార్టీ జెండాలతో హాజరు కావటం..కొత్త లెక్కలు తెర మీదకువస్తున్నాయి. ఇక, తెలంగాణలో పవన్ ఏ స్థాయిలోసహకరించారనేదికౌంటింగ్ తోస్పష్టంకానుంది.ఏపీలోబీజేపీ మద్దతు పొందేందుకే తెలంగాణలో కాషాయం పార్టీకి పవన్ సహకరిస్తున్నారని చెబుతున్నారు.

# ఆడుదాం... ఆంధ్రా అంతా సిద్ధం

గుంటూరు, నవంబర్ 28, ఆంధ్రప్రదేశ్ లో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా 'ఆడుదాం ఆంధ్రా' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంబరాల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. ఆడుదాం ఆంధ్రా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించింది.. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు నిర్వహించబోతున్నారు. గ్రామ , వార్డు సచివాలయ, మండల , నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహించనున్నారు. 15 ఏళ్ల వయసు పైబడిన అందరూ రిజిస్ట్రేషన్ కు అర్హులే.. మొత్తం ఐదు దశల్లో 2.99 లక్షల మ్యాచ్‌లు, ఈవెంట్లు నిర్వహించనున్నారు.15 ఏళ్లు పైబడిన బాలబాలికలకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖోతో పాటు 3కే మారథాన్, యోగా, టెన్నికాయిట్ వంటి పోటీలను నిర్వహించేలా ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ క్రీడల్లోనూ పోటీలను పెట్టనున్నారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి.. వారు మంచి తర్ఫీదు పొందేలా శాప్ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఆయా సచివాలయాల పరిధిలో బాలబాలికలకు విడివిడిగా స్పోర్ట్స్ కిట్లను అందించనుంది. బ్యాడ్మింటన్ రాకెట్లు, రింగ్‌లు, క్రికెట్ కిట్, వాలీబాల్‌లు సమకూర్చనుంది. 26 జిల్లాల వారీగా ఎన్ని కిట్లు అవసరమో వాటి జాబితాను సిద్ధం చేస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' పేరుతో నిర్వహిస్తోన్న మొట్టమొదటి రాష్ట్రవ్యాప్త క్రీడా కార్యక్రమం ఇది.. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులని కనుగొని వారిని పెద్ద వేదికకు పరిచయం చేయడం.. క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యం. ప్రైజ్‌మనీ కింద రూ.12 కోట్లు ఇవ్వనున్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలకు నియోజకవర్గ స్థాయిలో తొలి స్థానంలో నిలిస్తే రూ.35 వేలు, జిల్లాస్థాయిలో ప్రైజ్ మనీ రూ.60 వేలు, రాష్ట్రస్థాయి ప్రైజహమనీ రూ.5 లక్షలుగా ఉంది.. అదే రెండో ప్రైజ్ విషయానికి వస్తే నియోజకవర్గస్థాయిలో రూ.15 వేలు, జిల్లాస్థాయిలో రూ.30వేలు, రాష్ట్రస్థతాయిలో రూ.3 లక్షలుగా నిర్ణయించారు.. ఇక, మూడో ప్రైజ్‌గా నియోజకవర్గ స్థాయిలో రూ.5వేలు, జిల్లాస్థాయిలో రూ.10వేలు, రాష్ట్రస్థాయిలో రూ.2 లక్షలుగా నిర్ణయించారు.బ్యాండ్మింటన్ డబుల్స్ విభాగంలో మొదటి బహుమతి ప్రైజ్ మనీ నియోజకవర్గ స్థాయిలో రూ.20వేలు, జిల్లాస్థాయిలో రూ.35 వేలు, రాష్ట్రస్థాయిలో రూ.2 లక్షలుగా నిర్ణయించారు. రెండో ప్రైజ్‌గా నియోజకవర్గస్థాయిలో రూ.10వేలు, జిల్లాస్థాయిలో రూ.20 వేలు, రాష్ట్రస్థాయిలో రూ.లక్షగా.. మూడో ప్రైజ్ కింద నియోజకవర్గ స్థాయిలో రూ. 5వేలు, జిల్లాస్థాయిలో రూ.10వేలు, రాష్ట్రస్థాయిలో రూ.50వేలుగా నిర్ణయించారు.26 జిల్లాల్లో 312 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. జిల్లా స్థాయి విజేతలతో రాష్ట్ర స్థాయిలో 250 మ్యాచ్‌ల్లో పోటీపడేలా షెడ్యూల్ రూపొందిస్తున్నారు. గ్రామ/వార్డు సచివాలయ స్థాయిలో 34.20 లక్షల మంది, మండల స్థాయిలో 17.10లక్షల మంది, నియోజకవర్గ పోటీల్లో 77,520 మంది, జిల్లా స్థాయిలో 19,950 మంది, రాష్ట్ర స్థాయిలో 2,964 మంది 'ఆడుదాం-ఆంధ్ర' క్రీడల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు. వివిధ దశల్లో కలిపి మొత్తం 52.31లక్షల మంది ఒకే వేదికపై 50 రోజుల పాటు క్రీడా మహోత్సవంలో సందడి చేయనున్నారు.రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 15 ఏళ్లు పైబడిన వారందరూ అర్హులే. 1092కి కాల్ చేయడం ద్వారా లేదా మీపంలోని ఉన్న సచివాలయాన్ని సంప్రదించవచ్చు. డిసెంబర్ 15వ తేదీ నుంచి 2024 ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఈ టోర్నమెంట్లను నిర్వహించనున్నారు.

# పథకాలకు... ఫించన్లకు లేఖ

అనంతపురం, నవంబర్ 28,తాము సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసినట్లు వైసిపి సర్కార్ చెబుతోంది. ఇందులో ఎవరికీ సందేహం లేదు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత మాత్రం జగన్మోహన్ రెడ్డిది. కానీ అది ఎంతవరకు? అభివృద్ధి చేపట్టకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడం భావ్యమా? కచ్చితంగా అది విఫల ప్రయత్నంగానే మిగులుతుంది. సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేపడితేనే ఆ ఫలాలు ప్రజలు అనుభవించేది. అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే ప్రభుత్వంగా గుర్తించబడుతుంది. అయితే ఏపీలో దురదృష్టవశాత్తు గత నాలుగున్నర సంవత్సరాలుగా అభివృద్ధి జాడ లేకపోయింది. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా.. అభివృద్ధి ఫలాలేవి కనిపించకపోవడం లోటుగా మారింది.ప్రజలు ఎంతో నమ్మకంగా ఓటు వేశారు. అంతకుమించి సంక్షేమాన్ని అమలు చేశామని వైసిపి పాలకులు చెబుతున్నారు. ప్రజలు మాత్రం సంక్షేమంతో సరిపెట్టడం లేదు. అంతటితో సంతృప్తి చెందడం లేదు. అభివృద్ధి కావాలని బలంగా కోరుకుంటున్నారు. ఇది వైసీపీ ప్రజాప్రతినిధులకు ఇబ్బందిగా మారింది. ప్రజలకు ఏం చెప్పాలో తెలియక.. ఏదేదో వ్యాఖ్యలు చేస్తున్నారు. అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారు. తాము ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు, నాయకులమని మరిచిపోయి వ్యవహరిస్తున్నారు.పింఛన్లు ఆపేస్తే రోడ్లు వేయవచ్చు అంటూ ఒకరు?ఒక్క పథకం నిలిపివేస్తే రాష్ట్రంలోని వేల కిలోమీటర్ల రోడ్డు వేయొచ్చు అంటూ మరొకరు.. రోడ్ల కోసం జగన్ పాలనను వదులుకుంటే అది మీకే నష్టమని ఇంకొకరు.. రకరకాలుగా వ్యాఖ్యలు చేస్తూ ప్రజలకు అడ్డంగా బుక్ అవుతున్నారు. నవ్వుల పాలవుతున్నారు. సీనియర్ మంత్రి ధర్మాన ప్రసాదరావు రోడ్లేస్తే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయా అని ప్రశ్నించారు. ఒక నియోజకవర్గానికి ప్రతి నెల రూ.15 కోట్ల రూపాయలు పింఛన్ల రూపంలో వెళుతున్నాయని.. రోడ్లు వేయాలంటే ఒక్క నెల పింఛన్ వదులుకోవాలని మరో ఎమ్మెల్యే సలహా ఇస్తున్నారు. మాజీ మంత్రి కొడాలి నాని అయితే మరో విశ్లేషణ చేశారు. ఒక్క పథకం నిలిపివేస్తే చాలు మొత్తం రహదారులు అద్దాల్లా మెరిసిపోతాయని చెప్పుకొచ్చారు.ఎక్కడైనా అభివృద్ధికి రవాణాయే ప్రధాన మార్గం. రవాణా వసతులు మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యం. మొన్నటి వరకు వైసిపి నేతలు ఇదే విషయాన్ని చెప్పుకొచ్చారు. ఇప్పుడేమో రహదారులు అవసరమా అన్నట్టు మాట్లాడుతున్నారు. వైసీపీ నేతల స్పందన పై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. నెటిజన్లు బాహటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అయినా సరే వారు వెనక్కి తగ్గడం లేదు. ప్రజల్లోకి బలమైన స్లోగన్ పంపించాలన్న ప్రయత్నంలో భాగంగానే ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. చివరకు రోడ్ లేస్తే పథకాలు ఆగిపోతాయన్న రేంజ్ లో ఎమోషనల్ బ్లాక్ మెయిల్ కు దిగుతున్నారు. ఇదంతా తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలా? ఐ ప్యాక్ సూచనలా? అన్నది తెలియాల్సి ఉంది.

# ఏపీలో రాజకీయ మార్పులు..

నెల్లూరు, నవంబర్ 28,డిసెంబరు 3 తర్వాత రాష్ట్ర రాజకీయ సమీకరణాల్లో పెనుమార్పులు చోటుచేసుకోవచ్చని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పూర్వ వైభవం వస్తుందని ఆ పార్టీ మాజీ ఎంపీ చింతా మోహన్ ఢంకా బజాయించి చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌దే విజయమంటున్నారు. ఇక్కడ ఎలా బలపడతారంటే డిసెంబరు 3 దాకా ఎదురు చూడమంటున్నారు. ఇటీవల అనేక సందర్భాల్లోనూ ఆయన ఇదే ధీమా వ్యక్తం చేశారు. వైసీపీలోని సీనియర్ నేతలంతా ఒకప్పటి కాంగ్రెస్ నాయకులే. వీళ్లంతా మళ్లీ సొంత గూటికి వస్తారనే ఊహాగానాలు తెరమీదకు వస్తున్నాయి. సీఎం వైఎస్ జగన్‌తో ఇమడలేక పోతున్న సీనియర్లకు ఇప్పటిదాకా సరైన ప్రత్యామ్నాయం దొరకలేదు. ఇష్టమున్నా లేకున్నా గుంభనంగా వైసీపీనే అంటిపెట్టుకొని ఉన్నారు. పొరుగునున్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారానికి వస్తే అటువైపు తొంగి చూసే అవకాశాలున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.రాష్ట్ర విభజన హామీలు ఇచ్చింది మేమే.. వాటిని అమలు చేసేది కూడా తామేనంటూ ఈపాటికే రాహుల్ గాంధీ స్పష్టంగా ప్రకటించారు. ప్రత్యేక హోదాతోపాటు పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు సొంత గనులు కేటాయిస్తామన్నారు. ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వరంగంలో కొనసాగేట్లు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పన్నులు ఎత్తేస్తామన్నారు. అసలు జీఎస్టీ కౌన్సిల్‌నే రద్దు చేస్తామని చెప్పారు. రాష్ట్రాలు సొంతంగా పన్నులు వసూలు చేసుకొని స్వయంపోషకాలుగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తామని జోడో యాత్ర సమయంలోనే వెల్లడించారు. ఇవిగాకుండా కర్ణాటక, తెలంగాణలో మాదిరిగా మరికొన్ని అంశాల మేనిఫెస్టోతో ముందుకొస్తే ఇక్కడ బలపడే అవకాశాలున్నాయని రాజకీయ వర్గాల నుంచి వినిపిస్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధిస్తే.. రాష్ట్రంలో మొదటి దెబ్బ పడేది వైసీపీకే. ఇక్కడ కాంగ్రెస్ ఒంటరిగా బరిలోకి దిగుతుందా! టీడీపీ, జనసేన మాత్రమే కలిసి పోటీ చేస్తాయా! లేక కాంగ్రెస్‌తో జోడీ కడతాయా! బీజేపీ పరిస్థితేంటీ! వామపక్షాలు ఒంటరిగా బరిలో నిలుస్తాయా? అనే సందేహాలు తెరమీదకు వస్తున్నాయి. మరో నెల రోజుల్లో ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు లభించే అవకాశాలున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. డిసెంబరు 3 తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో ఓ కుదుపుంటుందని అంచనా వేస్తున్నారు

# విశాఖి ఆఫీసులు... ఫిక్స్...

విశాఖపట్టణం, నవంబర్ 28, విశాఖ నుంచే పరిపాలన చేపట్టేందుకు సీఎం వైఎస్ జగన్ సన్నద్ధమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం విశాఖలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సంబంధించి భవనాలను సైతం ప్రభుత్వం గుర్తించిన సంగతి తెలిసిందే. విశాఖ రిషికొండ మిలీనియం టవర్స్‌లో మంత్రులు, అధికారుల క్యాంప్ కార్యాలయాలను కమిటీ గుర్తించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సమయంలో భవనాల వినియోగంపై ఇప్పటికే ప్రభుత్వం కీలక ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. రిషికొండ మిలినియం టవర్స్‌లో మంత్రులు, అధికారుల క్యాంప్ కార్యాలయాలకు సంబంధించి స్థలాలను కమిటీ గుర్తించింది. సీఎం, మంత్రులు ఉత్తరాంధ్రలో సమీక్షలకు వెళ్లినప్పుడు ఉపయోగించేందుకు మిలినియం టవర్స్‌లో ఏ, బీ టవర్స్‌ను కేటాయించిన సంగతి తెలిసిందే. మరోవైపు వివిధ శాఖలకు చెందిన సొంత భవనాలను ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కార్యదర్శులకు కేటాయించారు. సొంత భవనాలు లేని శాఖలు, అధికారుల కార్యాలయాలకు మిలినియం టవర్స్‌ను వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం 2 లక్షల 27వేల చదరపు అడుగుల ప్రభుత్వ భవనాల స్థలాలు గుర్తించారు. మిలినియం టవర్స్‌లో లక్ష 75 వేల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు విశాఖలో ఏ శాఖ కార్యాలయం ఎక్కడ రానుందో అనేదానిపై ఆసక్తికర ప్రచారం జరుగుతుంది.ఇకపోతే ప్రభుత్వ శాఖలకు సంబంధించి మిలినియం టవర్స్‌తోపాటు పలు ప్రాంతాల్లో కార్యాలయాల కోసం భవనాల ఎంపిక ప్రక్రియకు లైన్ క్లియర్ అయిన సంగతి తెలిసిందే. ఇక రాజధాని తరలింపే ఆలస్యం అని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే విశాఖలో ఏ శాఖ కార్యాలయం ఎక్కడ ఉందో తెలియజేస్తూ ఒక వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. వ్యవసాయ,సహకార శాఖ ? ఎండాడ(పీఎం పాలెం పోస్ట్), పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ ? హనుమంతవాక(ఆదర్శ నగర్), వైద్యారోగ్య శాఖ ? హనుమంతవాక, హోంశాఖ ? కృష్ణా నగర్(మహారాణిపేట), పరిశ్రమల శాఖ ? గవర కంచరపాలెం, పట్టణాభివృద్ధి శాఖ ? దుర్గానగర్, అరిలోవ, ఎంవీపీ కాలనీ, పెందుర్తి, మద్దిల పాలెం, సిరిపురం సర్కిల్, దేవదాయశాఖ ? సింహాచలం, పాఠశాల విద్యాశాఖ ? భీమునిపట్నం, రవాణా,రోడ్లు-భవనాలు ? మర్రిపాలెం, గిరిజన సంక్షేమ శాఖ ? రుషికొండ వంటి ప్రాంతాలలో శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే అధికారుల నివాసాలకు సైతం భవానలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఫారెస్ట్ గెస్ట్ హౌస్ ? విశాలాక్షి నగర్, పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ గెస్ట్ హౌస్ ? కైలాసగిరి, జలవనరుల శాఖ గెస్ట్ హౌస్ ? పెద వాల్తేరు, టూరిజం గెస్ట్ హౌస్ ? హరిత రిసార్ట్స్‌లలో అధికారుల నివాసాలకు భవనాలను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.మరోవైపు మిలీనియం టవర్స్‌లో ఏర్పాటుచేసే క్యాంప్ ఆఫీసుల వివరాలను సైతం ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలుస్తోంది. జీఏడి,ఇంధన,ఆర్థిక శాఖ, ప్లానింగ్, న్యాయశాఖ,ఉనత విద్యా శాఖ, గృహనిర్మాణ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, పౌరసరఫరాల శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మికశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, సోషల్ వెల్ఫేర్, ఆర్టీజీఎస్ క్యాంప్ ఆఫీసులను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.


## సూర్య దేవాలయమును దర్శించిన విశాఖ పీఠాధిపతి.

### – పీఠాధిపతికి స్వాగతం పలికిన కార్యనిర్వహణాధికారి దంపతులు.



విభారె న్యూస్ నవంబర్ 28 కర్నూలు జిల్లా ప్రతినిధి.సనాతన ధర్మ వైదిక ప్రచార యాత్రలో భాగంగా విశాఖ శారదా పీఠాధిపతులు (ఉత్తరాధికారి) స్వత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ వారు కార్తీక మాసంలో భాగంగా ఈ రోజు ఉదయం 8 గంటలకు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయమును సందర్శించారు. పూజ్య స్వామీజీ వారికి ఆలయ ఎగ్జిక్యూటివ్ శివరామకృష్ణ దంపతులు సాంప్రదాయ పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సూర్యనారాయణ స్వామివారి దర్శనం చేసుకున్నారు తదనంతరం పరమేశ్వరుడికి ప్రీతికరమైనటువంటి రుద్ర మంత్రములతో జలాభిషేకం, బిల్వార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. తదనంతరం పూజ స్వామీజీ గారు శ్రీ సూర్య దత్త గోసంరక్షణ చాలను సందర్శించి శ్రీకృష్ణ పరమాత్మకు పూజలు నిర్వహించి గో పూజలు నిర్వహించి గోమాతలకు పండ్లు కూరగాయలు తినిపించారు. అనంతరం 41వ వార్డు కార్పొరేటర్ శ్వేతా రెడ్డి ల దంపతులు పూజ్య స్వామీజీ వారు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రసాదము ఆశీస్సులు పొందడం జరిగినది.భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామీజీ వారి దర్శనం ప్రసాదం, ఆశీర్వచనం పొందడం జరిగినది.

## మళ్లీ యాక్టివ్ కానున్న చంద్రబాబు



తిరుమల, నవంబర్ 28, టీడీపీ అధినేత చంద్రబాబు డిసెంబర్ మొదటి వారం నుంచి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టై జైలుకు వెళ్లిన క్రమంలో ఆయన తాత్కాలికంగా రాజకీయాలకు దూరమయ్యారు. ఇటీవలే ఆయనకు ఈ కేసులో హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. కంటి ఆపరేషన్ తర్వాత చంద్రబాబు, కొద్ది రోజులుగా హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు. తొలుత పుణ్యక్షేత్రాల సందర్శన అనంతరం ఆయన డిసెంబర్ తొలి వారం నుంచి పూర్తి స్థాయి రాజకీయాలు, పార్టీపై ఫోకస్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 30న సాయంత్రం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వెళ్లనున్నారు. అనంతరం డిసెంబర్ 1న ఉదయం శ్రీవారి దర్శనం చేసుకుంటారు. తర్వాత రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలుదేరి అమరావతికి వెళ్లనున్నారు. మరుసటి రోజు బెజవాడ దుర్గమ్మ, సింహాచలం అప్పన్న, శ్రీశైల మల్లన్న ఆలయాలను సందర్శించనున్నారు. ప్రముఖ ఆలయాల్లో దర్శనం అనంతరం రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటారు.చంద్రబాబు ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. సోమవారం సాయంత్రం ఆయన తన సతీమణి భువనేశ్వరితో కలిసి ఢిల్లీ చేరుకున్నారు. న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కుమారుడి వివాహ రిసెప్షన్ కు ఆయన హాజరు కానున్నారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఆయనకు టీడీపీ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. మంగళవారం సాయంత్రం తిరిగి హైదరాబాద్ రానున్నారు. కాగా, చంద్రబాబు కేసులకు సంబంధించి సిద్ధార్థ్ లూథ్రా హైకోర్టుల్లో వాదనలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే.స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు ఈ నెల 20న ఏపీ హైకోర్టు ఇచ్చిన రెగ్యులర్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలో 16వ కోర్టులో ఐటెం నెం.64 కింద ఇది లిస్ట్ అయింది. కాగా, ఈ కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడి, ఆ నిధులు టీడీపీ ఖాతాలకు మళ్లించారనేందుకు సీఐడీ ఎలాంటి ఆధారాలు సమర్పించలేదని హైకోర్టు ఆయనకు పూర్తి స్థాయి బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ప్రభుత్వం ఈ నెల 21న సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## కూతురిని హత మార్చిన తల్లి

### ఆపై ఆత్మహత్య

నెల్లూరు,నెల్లూరులో దారుణం జరిగింది. కన్న కూతుర్ని హత్య చేసిన తల్లి తరువాత ఆత్మహత్య చేసుకుంది. నెల్లూరు నేతాజీ నగర్లో మూడేళ్ల కూతురు హరి మోక్తిక కు తల్లి వాణి (28) విషం ఇచ్చి చంపింది. ఆపైతను కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఏమైందో.... ఏమో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ దారుణానికి ఒడిగట్టింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతురాలు వాణి గోవర్ధన్ ను కులాంతర ప్రేమ వివాహం చేసుకుంది. భర్త గోవర్ధన్ అదుపులో తీసుకుని విచారిస్తున్నారు.

# వీధి కుక్కల వీరంగం


**నలుగురిపై దాడి తీవ్ర గాయాలు**
**వీధి కుక్కలను నియంత్రించడంలో అధికారులు విఫలం**
**జనసేన- నెలకు సగటున 85 మంది కుక్కకాటు**
**భారిన పడుతున్న చర్యలు శూన్యం**
**ఇళ్లకే పరిమితమైన నాయకులు**

విభారె న్యూస్ నవంబర్ 28 గోనెగండ్ల.గోనెగండ్ల మండల కేంద్రంలో కుక్కకాటు భారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న ప్రభుత్వ అధికారుల్లో మాత్రం చలనం లేదని జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా తెలిపారు, మండల కేంద్రంలోని శ్రీ చింతలముని నల్లారెడి స్వాముల వారి సత్రంలో నిద్రించే 2 భక్తులపై నిరాశ్రయులైన 2 వృద్ధులపై మంగళవారం రోజు తెల్లవారు జామున వీధి కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులను జనసేన నాయకులు టీకాలు వేయించారు, గ్రామాల్లో సామాన్య ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాల్సిన స్థానిక నాయకులు ఇళ్లకే పరిమితం కాగా అధికారులకు మాత్రం ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని వారు ప్రశ్నించారు, గాయలైతే పరామర్శలు చేసి బాధితులు చనిపోతే సంతపాలు చేయడం తప్ప ప్రజలకు పరిష్కార మార్గాలు చూపే నాయకులు కరువైపోయారని అవేదన వ్యక్తం చేశారు,దాదాపు మండలంలో 2023" సం" లో 11 నెలల వ్యవధిలోనే 1004 మంది పిల్లలు,మహిళలు, వృద్దులు కుక్కకాటుకు గురికావడం బాధాకరమని అన్నారు, పిల్లలను బడికి పంపాలంటే భయం రాత్రి వేళల్లో సన్నకారు వ్యాపారులు పనులు ముగించుకొని ఇళ్లకు రావాలన్న భయమే కుక్కలు అరిస్తే కరుస్తాయనే భయంతో పరుగులు పెట్టే పరిస్థితులు లెక్కలేనన్ని ఉన్నాయని ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొనే విధంగా కృషిచేసి అధికారుల



సహాయంతో వీధి కుక్కలను నియంత్రించాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెన్నల రాయుడు, సుధాకర్, జనసేన నాయకులు మాలిక్, సుబాన్, మహబూబ్ బాషా, ఇబ్రహీం, రంగస్వామి, జిలాన్ పాల్గొన్నార.

## మంగళవారంను పురస్కరించుకొని శ్రీ సుంకులమ్మ అవ్వ కు ప్రత్యేక పూజలు.



విభారె న్యూస్ నవంబర్ 28 ఎమ్మిగనూరు. పట్టణంలోని మెయిన్ బజార్ లో వెలసిన శ్రీ సుంకులమ్మ అవ్వ కు కార్తీక మాస మంగళవారంను పురస్కరించుకొని నిర్వహిం చారు. ప్రాతఃకాలంలోనే అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చన, పూలమాల అలంకరణ, నిమ్మకాయల మాల వేసి ఆకు పూజను చేశారు. కార్తీకమాసం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకోవడానికి భక్తులు తండోపతండాలుగా వచ్చారు. అమ్మవారికి పూజ అనంతరం మహా మంగళ హారతి నిర్వహించారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. భక్తులు తమ యొక్క మొక్కులు తీర్చుకు న్నారు. పై పూజా కార్యక్రమాలు అన్నియు ఆలయ పూజారులు నాగరాజు దంపతులు నిర్వహించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘనంగా నివాళి అర్పించిన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.



విభారె న్యూస్ నవంబర్ 28 ఎమ్మిగనూరు.మంగళవారం రోజు మనిషిని మహోన్నతునిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని సమాజానికి చాటి చెప్పిన గొప్ప సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు, మహోన్నతుడు, సమ సమాజ స్థాపన కోసం పోరాడిన యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహం నందు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటనికి పూలమాలలు వేసి ఎమ్మెల్సీ మధుసూదన్, నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని బాటలో నడవాలని, ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షిస్తూ, నేడు మన జగనన్న ప్రభుత్వం మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తోందని సగర్వంగా తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో నాయకులు, మండల కన్వీనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, అధికార ప్రతినిధి, టౌన్ బ్యాంక్ చైర్మన్, పట్టణ జె సి ఎస్ కన్వీనర్లు,కో ఆప్షన్ మెంబర్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఇన్ ఛార్జ్ లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న మెస్ చార్జిలు విడుదల చేయాలి..

<u>ఎమ్మిగనూరులో ఎస్సీ బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలి.</u>
<u>ఆర్ ఏ వీ ఎఫ్, ఆర్ వి పి ఎస్.</u>



విభారె న్యూస్ నవంబర్ 28 ఎమ్మిగనూరు.ఎమ్మిగనూరు మండల పరిధిలోనే బనవాసి దగ్గర ఆర్ ఏ వి ఎఫ్, ఆర్ వి పి ఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సృజన కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఖాజా నల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో గత 6 నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్, డైట్ చార్జీలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని వారు కోరారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అలాగే నాడు నేడు ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని వారు కోరారు ముఖ్యంగా ఎమ్మిగనూరులో బాలికల ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో అన్నం పెట్టాలని వారు డిమాండ్ చేశారు అలాగే స్థానికంగా లేని హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రవి షేక్షావలి విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నేరవేర్చిన ఘనత జగన్ దే.. చిర్తనకల్లు,ముగలదొడ్డి గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్



కోసిగి,నవంబర్ 28(విభారె న్యూస్)2019 ఎన్నికల మేనిఫెస్టోను ఓ భగవద్గీత,ఓ ఖురాన్,ఓ బైబిల్ లా బావించి, ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారం చేపట్టిన తర్వాత 99శాతం హామీలను నేరవేర్చిన ఘనత సియం జగన్ దే అని మండల జేసియస్ ఇంచార్జ్ పి మురళీ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మండలం చిర్తనకల్లు సచివాలయం నందు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.ముందుగా సచివాలయ పరిధిలోని ముగలదొడ్డి,చిర్తనకల్లు గ్రామాల్లో వైయస్సార్సీపీ జెండాను ఎగురవేసిన అనంతరం సచివాలయం నందు మండల, గ్రామ నాయకులతో కలిసి డిస్ ప్లే బోర్డును మురళీరెడ్డి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలో ప్రతి గడపలో తిరిగి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులకు సూచించారు.ఈకార్యక్రమంలో యంపీపీ ఈరన్న,ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు యన్ నరసింహులు,వైకాపా మండల అధ్యక్షులు బెట్టనగౌడ్,మహంతేష్ స్వామి,హోళగుంద కోసిగయ్య, బసిరెడ్డి,బుళ్ళి నర్సింహులు,పాటిల్ ఈరన్న,సోమేష్,రమేష్,రామిరెడ్డి, విజయ్ భాస్కర్,హనుమప్ప, రంగస్వామి,ఉసేని,రామిరెడ్డి, నర్సిరెడ్డి,అంజినయ్య, సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు, వాలింటర్లు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తి, ఆదర్శాలతో ముందుకు సాగుదాం :... ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 28 - మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు, స్ఫూర్తి, మార్గదర్శకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగులు వేస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని స్థానిక పద్మావతి నగర్ ఆర్చి వద్ద ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన అసమాన సేవలను, సంస్కరణలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, వైస్ చైర్మన్ పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళ రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు మేస చంద్రశేఖర్ వాసగిరి విజయ భాస్కర్, నంద్యాల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, వైఎస్సార్ సీపీ నాయకులు పార్థుడు, కిరణ్, లక్ష్మీనారాయణ, కాల్వ నాగరాజు, రామచంద్రుడు,కత్తి శంకర్, కారు రవి కుమార్, మునయ్య, శ్రీరాములు, రహంతుల్లా, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం భద్రత ఏర్పాట్లను పరిశీలించిన నంద్యాల జిల్లా ఎస్పీ .రఘువీర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 28 - ఈనెల 30 తేదీన అవుకు రెండవ టన్నల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారుప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి అవుకు టన్నెల్ నుండి 600 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను పరిశీలించి తీసుకోవలసిన భద్రత చర్యలపై కొన్ని సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుండి అవుకు టన్నెల్ వరకు వున్న రహదారివెంట బందోబస్తు సిబ్బందిని నియమించాలని, హెలిప్యాడ్ వలయం చుట్టూ ఐరన్ బాడికేడింగుల వద్ద పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని, అవుకు టన్నెల్ వద్ద గల రోడ్డు కిరివైపులా బారికేడింగు వద్ద మరియు టన్నెల్ ఫొటోస్ ప్రదర్శన వద్ద పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు డోన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సంతోష్ ,ఇంటెలిజెన్స్ డిఎస్పి గోపాలకృష్ణ ,ఆర్ అండ్ బి ఎస్.ఈ శ్రీధర్ రెడ్డి , మ్యాక్స్‌న్రా్ఫు లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీహరి , రూరల్ వాటర్ సప్లై ఎస్ .ఈ మనోహర్ , ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎఇ పక్కిరయ్య ,స్పెషల్ బ్రాంచ్ సిఐ సుర్యమౌలి ,బనగానపల్లి సిఐ తిమ్మారెడ్డి , ఆవుకు ఎస్సై విష్ణు నారాయణ పాల్గొన్నారు.

## సేఫ్టీ డ్రైవింగ్ శిక్షకులకు డ్రైవింగ్ నందు సూచనలు...



విభారె న్యూస్ నవంబర్ 28 కర్నూలు (జిల్లా ప్రతినిధి) .మంగళవారం రోజు ఆర్టీసి జోనల్ కళాశాల యందు సేఫ్టి డ్రైవింగ్ శిక్షకులకు సేఫ్టీ డ్రైవింగ్ నందు మెళకువలు, ప్రమాద రహిత డ్రైవింగ్ పై శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. కేంద్ర కార్యాలయ శిక్షకులు హనీఫ్ వారికి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ప్రాంతీయ అధికారి టేకి వెంకటరామం అధ్యక్షత వహించారు. కడప ఎగ్జిక్యూటివ్ డైరక్టరు, గిడుగు వెంకటేశ్వర రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు ఎగ్జిక్యూటివ్ డైరక్టరు మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని చక్కగా వినియోగించుకొని, క్షేత్ర స్థాయిలో డ్రైవర్లకు శిక్షణ అందించాలని ఉద్బోదించారు. కర్నూలు ప్రాంతీయ అధికారి టేకి వెంకటరామం మాట్లాడుతూ ఈ సూచనలు డ్రైవర్లకు ఎంతో ఉపయోగపడతాయని, సురక్షిత ప్రయాణానికి మారుపేరైన ఆర్టీసి డ్రైవర్లు పై సూచనలు పాటించి, ప్రయాణీకులకు సురక్షిత ప్రయాణాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నజీర్,కడప జోన్ సేఫ్టి డ్రైవింగ్ శిక్షకులు పాల్గొన్నారు.

## వర్చువల్ గా జిల్లా యందు రెండు సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవం చేసిన సీఎం



చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామం మరియు గడివేముల మండలం కొర్రపోలూరు గ్రామంలో ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా 220/132/33 కే.వి. విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జల వనరుల ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొర్రపోలూరు గ్రామంలోజిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్. ప్రభుత్వ సలహాదారుడు హబీబుల్లా. ఎంపీ పోచా. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**